

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
గురువారం 15 మే 2025


# ఆయిల్ ఫామ్ సాగుకు గ్రీన్‌సిగ్నల్

- ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ఉద్యాన రైతులకు అధునాతన సాగు
- వ్యవసాయ మంత్రికి పలుమార్లు విన్నవించిన ఎమ్మెల్యే ఏలూరి
- మార్టూరు మండలంలో 250 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు
- ఉచితంగా ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ, అన్నదాతల్లో ఆనందం



పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గంలోని మార్టూరు మండల ఉద్యాన రైతులు వినూత్న సాగుకు, ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించడంతో మార్టూరు మండల రైతాంగం 250 హెక్టార్లలో పామాయిల్ సాగు ఉద్యాన శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ప్రభుత్వం రైతులు ఫస్ట్ ఫేస్ కింద సాగు చేసే ఈ 250 ఎకరాలకు సరిపడా మొక్కలను అజంతా సోయా సీడ్స్ లిమిటెడ్ సమకూర్చనుంది. ఒక హెక్టారుకు రూ.20 వేల విలువ చేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనుంది. అంతేకాక నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టారుకు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా



కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించింది. ఎమ్మెల్యే ఏలూరి వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో మార్టూరు, బల్లికురవ మండలాల్లోని ఉద్యాన రైతులను ఆధునిక సాగుకు వైపు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగుకు మన ప్రాంతం అణువుగా మారనుంది. అంతేకాక ఇంపోర్టెడ్ మొక్కలు సాగు చేసే ఆయిల్ ఫామ్ రైతులకు మొక్కలు కొనుగోలు కోసం నూరు శాతం రాయితీగా రూ.29 వేలు అందజేయనున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం మార్టూరు మండలంలో ఆయిల్ ఫామ్ సాగుకు 250 ఎకరాల్లో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అన్నదాతల్లో ఆనందం తాండవిస్తోంది.

### ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి

అన్నదాతలు సాగును లాభసాటిగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రతినిత్యం వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుడతారు. దీనిలో భాగంగా రైతులు కొత్త సాగు వైపు

మిగతా 3లో



# వీడిన వీరయ్య మర్డర్ మిస్టరీ

- ఆధిపత్యం కోసమే వీరయ్యచౌదరి దారుణహత్య
- ఆళ్ల సాంబయ్య, ముప్పా సురేష్‌లు ప్రధాన నిందితులు
- రాజకీయ, వ్యాపారాల్లో అడ్డొస్తున్నాడనే అక్కసుతో హత్య
- నాటి స్నేహితులే వీరయ్య హత్యలో సూత్ర, పాత్రదారులు
- సాంకేతికతతో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- తొమ్మిది మంది నిందితులు అరెస్టు, పరారీలో ముగ్గురు
- ప్రతిభ చూపిన పోలీసు అధికార సిబ్బందికి అభినందనలు
- మీడియాతో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆధిపత్యం కోసమే ముప్పవరపు వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మర్డర్ కేసులో తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఏడు మొబైల్ ఫోన్స్, మూడు కత్తులు, ఒక బ్యాగ్‌ను

మిగతా 3లో



# విద్యకు సీఎస్ఆర్ అండదండలు

- మంత్రి గొట్టిపాటి చొరవతో విద్యాలయాలకు మౌలిక వసతులు
- రూ.50 లక్షల సీఎస్ఆర్ నిధులతో పాఠశాలలు, కళాశాలల్లో ఫ్యాన్లు, లైట్లు
- అద్దంకి పరిధిలో 76 విద్యాసంస్థల్లో శరవేగంగా పనులు
- ముఖ్యమంత్రి పీ4 ఆదర్శంగా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి



అద్దంకి, మేజర్ న్యూస్: తన శాఖతో పాటు పేరులోనూ వెలుగులు నింపుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గ విద్యాలయాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల్లోంచి పుట్టిన పి4 విధానాన్ని ఆదర్శంగా తీసుకున్న మంత్రి గొట్టిపాటి, అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లలో

మిగతా 3లో

# కష్టపడే వారికే పార్టీలో గుర్తింపు

- పని చేయకపోతే పదవులకు దూరం పెడతాం
- టిడిపిలో వర్గాలకు తావు లేవు, అందరూ పార్టీ కుటుంబ సభ్యులమే
- మండల తెదేపా సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్






కొత్తపట్నం, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీకి ఎంతో బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు పిలుపు నిచ్చారు. పట్టణంలోని నల్లూరి గార్డెన్స్‌లో మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ పార్టీకి పని చేయని వారిని పదవులకు దూరంగా పెడతామని తెలిపారు. పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే తగిన గుర్తింపుని ఇస్తామన్నారు. టిడిపిలో గ్రూపు రాజకీయాలకు తావులేదని మనమంతా టిడిపి కుటుంబ సభ్యులమేనని పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న విభేదాలు ఉంటే కుటుంబ సభ్యుల్లా కలిసికట్టుగా కూర్చొని సమస్యను పరిష్కరించుకుందామని తెలిపారు. గత ఎన్నికల్లో టిడిపికి వచ్చిన మెజార్టీపై పంచాయతీల వారీగా పోలింగ్ బూత్‌లో వచ్చిన ఓట్ల సంఖ్యను కార్యకర్తల దృష్టికి తీసుకొచ్చారు. గతంలో చేసిన అభివృద్ధి చేసిన పనులను నాయకులు, కార్యకర్తలకు వివరించారు. తెలుగుదేశం పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అల్లూరు గ్రామంలో పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్న మెట్నసల ప్రసన్నకుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలియజేశారు. పార్టీకి నష్టం కలిగిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో పార్టీకి పనిచేసిన వారికీ పదవుల్లో

మిగతా 3లో

# రూ 1.52 కోట్లతో కేజీబీవీలో ఇంటర్‌కు నూతన భవనం

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కస్తూరిబా బాలికల విద్యాలయంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ తరగతులకు 1.52 కోట్లతో భవనానికి శంకుస్థాపన చేశారు. బుధవారం మధ్యాహ్నం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కాలేజీ భవనానికి భూమి పూజ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని పద్మావతి, కన్స్ట్రక్షన్ డిఇ జనార్ధన్, కేజీబీవీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అరుణ్‌కుమారి, మాజీ ఎంపీపీ నరసమ్మ, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ జంపాల రామచంద్రగౌడ్, పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపం లో తెలుగు దేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాస రావు మాజీ కౌన్సిలర్ జిట్టా కన్యాకు మారి ద్వితీయ కుమార్తె వివాహ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులు జిట్టా సాయి చైతన్య - యెలిశెట్టి నరేంద్ర కుమార్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజే శారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. వారితోపాటు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి వీరబ్రహ్మం, మాజీ కౌన్సిలర్ తెదేపా నాయకుడు భోగి రెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సంజనను ఆశీర్వదించిన ఎమ్మెల్యే




బాపట్ల, మేజర్‌న్యూస్: పొన్నూరు పట్టణంలోని సబ్జా ఫంక్షన్ హాల్లో బాపట్ల మండలం భర్తిపూడి గ్రామ సర్పంచ్ ఆచంట అమరేష్ కుమార్తె సంజన నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు పాల్గొన్నారు.

## రాతిముఖ మండప నిర్మాణానికి భారీగా విరాళాలు





అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొ ండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖమండపం నిర్మాణానికి బుదవారం దాతలు బారీగా విరా ళాలు అందించారు. ఆలయ కమిటీ మాజీచైర్మన్ చిన్ని శ్రీమన్నారాయణ కుటుంబసభ్యులు రూ.1,01,116లు అందించారు. అలాగే బల్లికురవ మండలం వల్లాపల్లికి చెందిన అవిశన మారుతిరెడ్డి సుబాషిణి, కుమారుడు సమీర్ రెడ్డి రూ. 1,01,116లు విరాళం అందించారు. అలాగే దివంగత కరి ఆంజనేయులు స్మారకార్థం చిరంజీవి-శివలక్ష్మి, కుమారుడు భువనేశ్వర్లు రాతిముఖమండపం నిర్మాణానికి రూ. 1,01,116లు అందించారు. దక్షిణ అద్దంకి బోడెంపూడివారిపాలెం వాస్తవ్యులు రాయపాటి హరిప్రసాద్ దంపతులు రూ.1,11,116లు విరాళం అందించారు. ఆమేరకు దాతలకు సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు తగు రశీదులు అందించారు. స్వామివారి ప్రసాదం, శేష వస్త్రం అందించి మహా కుంభాభిషేక కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందించారు.





# విద్యార్థులను ప్రశంసించిన కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఆణిముత్యాలుగా ఎదిగారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రశంసించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కు లు సాధించిన ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పరీక్షల్లో ప్రతిభ కనబరచడంతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం వారికి జిల్లా కలెక్టర్ అవార్డులు, పతకాలను ప్రదానం చేశారు. ఉన్నత లక్ష్యాలతో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. రేపల్లె ప్రభుత్వ కళాశాల వసతి గృహంలో వసతి పొందుతూ 973 మార్కులు సాధించిన విద్యార్థి సిహెచ్ బసవయ్యను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సత్కరించారు. కళాశాల వసతి గృహాల కేటగిరీలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధిం చడంపై ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మీ బంగారు జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థి బసవయ్యకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15 వేల నగదు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. 90 శాతానికి పైగా మార్కు లు సాధించిన మొత్తం ఐదు గురు విద్యార్థులను కలెక్టర్ ప్రశంసించారు. జూనియర్ ఇంటర్మీడియట్ లో 90 శాతం పైగా మార్కుల సాధించిన ఐదుగురు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె రాజదెబోరా, పర్యవేక్షకులు ఆంధ్ర శ్రీనివాసులు, ఏ ఎస్ డబ్ల్యూఓలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన మహా కుంభాభిషేకం





అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఆలయ రాతి ముఖమండపం పునః నిర్మించేందుకు మూడు సంవత్సరాల క్రితం అంకురార్పణ జరిగిన సంగతి పాఠకులకు విదితమే. ఆమేరకు బుధవారం ముఖ మండపం ప్రదాన దాతలు, ఆలయ సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు దంపతులు సంకల్పదీక్ష చేపట్టారు. గణపతిపూజ, పుణ్యాహ వాచనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాల వద్ద 10 మంది రుత్విక్ లచే హెూమం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణకు వచ్చిన ఋత్విక్ లకు నూతన వస్త్రాలు, పరికరాలను సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు అందించారు. వేదపండితులు వంగల హరిశంకరావధాని, అర్చకులు ఎస్-ఎస్ఆర్. ఆచార్యులు, కోట లక్ష్మీనారాయణ, గిరిధర్ కిషోర్, సత్యనారాయణ, వేలమూరి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో పెరగనున్న భూసారం



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయం తో భూసారం, సేంద్రీయ కర్బనం పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు.గోవాడ లో పి.యం.డి.ఎస్ కిట్ల పంపిణీ కార్యక్రమం లో భాగం గా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ 20 రకాల విత్తనాలు కలిపిన కిట్లను ఒక్కొక్క కిట్ 12 కేజీ ల చొప్పున ఒక ఎకరాలు సరిపడా 950 రూపాయలకు రైతులకు అందించారు. ఏకదళ, ద్విదళ విత్తనాలు కలిపి ఉన్న ఈ విత్తనాలు సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నడం వలన భూసారం మరియు సేంద్రీయ కర్బనం పెరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధించి పలువురికి ఆదర్శం గా ఉన్న నరిశెట్టి రమేష్ బాబు, స్వాములు, సత్యనారాయణ, అంకారావు లను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ పుట్టా సాంబశివరావు, ఏపీ సీఎన్ఎఫ్ ప్రతినిధులు అశోక్ కుమార్, కోకిల వనజారాణి, పద్మలత, భారతి, నరేంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఆర్‌సి కార్డులు కలిగివుండాలి



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి కౌలు రైతు సీసీఆర్‌సీ కార్డులు కలిగివుండాలని, ఈ కార్డులు పొందిన కౌలు రైతులు 11 నెలల కాలంపాటు పండించే పంటపై హక్కు కలిగి వుంటారని మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ధూళిపూడి సౌత్, కొలగానివారిపాలెం గ్రామ సచివాలయాల్లో పంటసాగుదారుల హక్కు పత్రాలపై నిర్వహించిన అవగాహన సదస్సులకు మండల తహశీల్దారు నాంచారయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందజేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, వీటిని పొందేందుకు ఆయా సచివాలయాల్లోని గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. కౌలు రైతులకు అందజేసే అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, పంటల భీమా, పంట నష్ట పరిహారం లాంటిపథకాలేగాక, పండిన పంట అమ్ముకునేందుకు సీసీఆర్‌సీ కార్డులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం జీలుగ, జనుము, పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసి, గ్రామాల్లో గుర్తించిన కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, ధూళిపూడి సౌత్ సర్పంచ్ వై. యోగాంబిక, కారంకివారిపాలెం, కొలగానివారిపాలెం గ్రామాల టీడీపీ నాయకులు వైవీఎన్ ప్రసాద్, కారంకి ఏడుకొండలు, భీమా రామకృష్ణ, ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో మాజీ కేంద్రమంత్రి

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు కుమార్తె వివాహ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులు జిట్టా సాయి చైతన్య - యెలిశెట్టి నరేంద్ర కుమార్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కేంద్రమంత్రి శీలం జేసుదాసు. వారితో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంటా అంజిబాబు, బాపట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్ తదితరులు ఉన్నారు.

## దయా బాబు ఆదరణ కూడిక కార్యక్రమంలో ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 33వ వార్డు చంగల్ రాయుడు తోటలో బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయా బాబు నివాసం వద్ద బుధవారం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆదరణ కూడిక కార్యక్రమంలో పాల్గొని దయా బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివా సరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి ఆంద్రె య, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన గాదె మధుసూదన్ రెడ్డి



బాపట్ల మేజర్ న్యూస్: పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన జిట్టా వారి వివాహ వేడుకలో పర్చూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు సాయి చైతన్య నరేంద్ర కుమార్‌ను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాదె మధుసూదన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు వధువు తల్లిదండ్రులు తెదేపా నాయకుడు జిట్టా శ్రీనివాసరావు మాజీ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి.




# అవిశ్వాసం కవరేజీకి విలేకరులకు నో ఎంట్రీ

## గేట్లువేసి అడ్డుకున్న పోలీసులు

## మండుటెండలో విలేకరులు పడిగాపులు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ చైర్మన్‌పై కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రతిపాదించే కార్యక్రమాన్ని కవరేజ్ చేసేందుకు వెళ్ళిన విలేఖరులకు రెవెన్యూ, పోలీసుల అధికారుల తీరుతో 4 గంటలకు పైగా ఎండలో నిల్చోవాల్సి వచ్చింది. బుధవారం మునిసిపల్ కార్యాలయంలో ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పర్యవేక్షణలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావుపై అవిశ్వాసం జరిగింది. ఈ అవిశ్వాసం ఉదయం 9:30 నుండే పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరు వార్తా సేకరణకు మునిసిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న పోలీసులు గేట్లు మూసివేశారు. లోపలికి ఎవరినీ అనుమతించేది లేదంటూ దురుసుగా ప్రవర్తించారు. చీరాల ఆర్డీవో మీడియాకు అనుమతి లేదని తమకు తెలిపారని అందువల్లే వల్లే ఎవరినీ లోపలకు అనుమతించడం లేదని బదులిచ్చారు. అసలే ఎండాకాలం కావటం ఆపై అక్కడ రోడ్డు వెంట ఎలాంటి నీడ కూడా లేకపోవటంతో అవిశ్వాసం వార్తను కవరేజ్ చేయాలని మీడియా ప్రతినిధులు ఆ ఎండలోనే చెమటలు కక్కుతూ చెట్ల నీడలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా మీడియా కవరేజ్‌కి వచ్చిన విలేకరులను కార్యాలయం లోపలకు రానీయకుండా అటు రెవెన్యూ అధికారులు ఇటు పోలీసుల అత్యుత్సాహం మీడియా ప్రతినిధులను అసహనానికి గురి చేసింది. దీంతో ప్రజలకు అధికారులకు మధ్య వారధిలా పనిచేసే మీడియా ప్రతినిధులపై ఇలాంటి ఆంక్షలు పెట్టడం ఏంటని స్థానికులు సైతం పోలీసులు, అధికారుల తీరును ప్రశ్నించారు.

# దర్శి మున్సిపాలిటీగా అప్ గ్రేడ్

దర్శి మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీని మున్సిపల్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ గా చేస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలుపడ్డాయి. గతంలో దరిశి మేజర్ పంచాయతీ గా ఉంది అనంతరం జనాభా ప్రాతిపదికన నగర పంచాయతీగా రూపాంతరం చెందింది మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ గా చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలుపడ్డాయి దీనితో గతంలో కంటే ఇప్పుడు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఎక్కువగా రానున్నాయి.

# కౌలు రైతులకు సీసీఆర్‌సి కార్డులపై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని పాపాయపాలెం రైతు సేవా కేంద్రం నందు కౌలు రైతు కార్డు సీసీఆర్‌సిల మీద రెవెన్యూ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా అవగాహన నిర్వహించడం జరిగింది. దీనిలో రైతులకు ఈ కార్డు ఉపయోగాలను, తీసుకునే విధానం క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే ప్రతిష్టాత్మక పథకమైన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ లబ్ధిదారుల ఎంపిక గురించి అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీవిశ్వనాధ్, విఆర్‌ఓ సుబ్బారావు, వ్యవసాయ సహాయకుడు వినయ్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుకు గ్రీన్‌సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి** నడిపేందుకు రైతుల్లో చైతన్యం నింపుతున్నారు. గతంలో బొప్పాయి సాగుకు శ్రీకారం చుట్టి రైతులందరూ లాభాలు అర్జించేలా వినూత్న పద్ధతులు పాటించి రైతులకు ఆదర్శంగా నిలిచారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తో మార్టూరు బల్లికురవ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ శాఖకు పలుమార్లు లేఖలు సైతం రాశారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు మార్టూరు మండలంలో 100 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఎమ్మెల్యే ఏలూరికి రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# కష్టపడే వారికే పార్టీలో గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి** గుర్తింపును ఇస్తామని తెలిపారు. పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 15 పంచాయతీలకు నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులుగా ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డిని, మండల తెలుగు యువత అధ్యక్షులుగా పిన్ని దేవప్రసాద్‌ని 13 అనుబంద సంఘాల అధ్యక్షులును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యకు సీఎస్ఆర్ అండదండలు

**మొదటి పేజీ తరువాయి** ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు రూ.50 లక్షల సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో పేద విద్యార్థులు చదువుకునే అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఫ్యాన్లుతో పాటు లైట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సుమారు 76 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సాంఘిక, సంక్షేమ, గిరిజన, వెనుకబడిన విద్యార్థుల హాస్టళ్లలో 1,009 ఫ్యాన్లతో పాటు 1,160 లైట్ల ఏర్పాటు ప్రక్రియ శరవేగంగా జరుగుతుంది.

### సీఎస్ఆర్ నిధులతో విద్యార్థినులకు సైకిళ్లు

సీఎస్ఆర్ నిధులతో స్థానిక విద్యాసంస్థల అభివృద్ధి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటుకు వినియోగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సుమారు 10 నెలల కాలంలోనే అద్దంకి నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు ఇప్పటి వరకు 550కు పైగా సైకిళ్లను పంపిణీ చేశారు. రానున్న కాలంలో నియోజకవర్గంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థినికి కూడా సైకిళ్లను పంపణీ చేయాలని సంకల్పించారు. సుమారు 10,000 కు పైగా సైకిళ్లను నియోజకవర్గ వ్యాప్తంగా ఉచితంగా అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. దివ్యాంగులకు సుమారు 58 మోటారు త్రిచక్రవాహనాలను సీఎస్ఆర్ నిధులతో అందజేశారు.

# వీడిన వీరయ్య మర్డర్ మిస్టరీ





**మొదటి పేజీ తరువాయి** స్వాధీన పరుచున్నట్లు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరించారు.

మృతుడు ముప్పవరపు వీరయ్య చౌదరి ఎన్‌జిపాడు మండలం, అమ్మన బ్రోలు గ్రామం. ప్రస్తుతం ఒంగోలు రాజీవ్‌నగర్‌లో జనని అపార్ట్‌మెంట్‌లో నివాసం. మృతుడు లిక్కర్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ సంతనూతల పాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో చురుకుగా పాల్గొంటుంటారు. గతంలో ఎన్‌జిపాడు ఎంపిపిగా పని చేశారు. అదే గ్రామానికి చెందిన నిందితులైన ఆళ్ళ సాంబయ్య, ముప్పా సురేష్‌లు, వీరయ్యకు అనుకూలంగా ఉండి కాలక్రమేణ గ్రామ విషయాలలో వ్యతిరేకంగా వ్యవహరిస్తు ఉంటారు. గ్రామంలో ఆధిపత్య పోరు ఏర్పడి వారిమధ్య మనస్పర్ధలు పెరిగి కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలోనే ఒక పథకం ప్రకారం మృతుడిని చంపి గ్రామంలో ఎదగాలనే దురుద్దేశ్యంతో ఆళ్ళ సాంబయ్య, మృతుడు వీరయ్య చౌదరి వలన ఇసుక వ్యాపారంలో నష్టపోయిన వినోద్‌ను, తోట శ్రీను ద్వారా కలిశారు. వినోద్‌కు హైదరాబాద్‌లో కొన్ని ఇంటి వివాదాలకు సంబంధించిన పరిష్కారం కోసం హైదరాబాద్‌కు వెళ్లి ఆళ్ళ సాంబయ్య, వినోద్, తోట శ్రీనులు ముప్పా సురేష్‌ను కలిసేవారు. ఆ విధంగా వినోద్‌కు ఆళ్ళ సాంబయ్య, ముప్పా సురేష్‌లతో బాగా పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో వినోద్‌కు కొంతమంది నెల్లూరుకు చెందిన రౌడీషీటర్లతో పరిచయాలు ఉన్నాయని తెలుసుకొని, ముప్పా సురేష్‌కు చెన్నైకి చెందిన రఘురామ్ నుంచి రూ.9 కోట్లమేర బకాయిలు రావాల్సి ఉంది. దాని తాలూకు డబ్బు వసూలు చేయుటకు ఆళ్ళ సాంబయ్య, వినోద్, కొంతమంది నెల్లూరుకు చెందిన వినోద్ స్నేహితులు చెన్నైలోని రఘు రామ్ ఇంటికి వెళ్లి బెదిరించటం జరిగింది. దీంతో సాంబయ్యకు, సురేష్‌కు వినోద్‌పై నమ్మకం పెరిగింది. ఆళ్ళ సాంబయ్యకు, ముప్పా సురేష్‌కు మృతుడు వీరయ్య తరచూ తన వ్యాపారాల్లో, రాజకీయాల్లో అడ్డువస్తున్నాడని, అతనిని ఎలాగైనా చంపాలని కోరారు. అందుకు గాను ఆళ్ళ సాంబయ్య వినోద్‌తో నీవు ఇవ్వాల్సిన రూ.10 లక్షలు, చేబదులుగా ఇచ్చిన మరో రూ.10 లక్షలు ఇవ్వవలసి పనిలేదని, హత్య చేపించిన తరువాత పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తానని చెప్పాడు. అందుకు వినోద్ కూడా వీరయ్య వలన ఇసుక వ్యాపారంలో నష్టపోయి, కక్ష వుండటంతో ఎలాగైనా హత్య చేయిస్తానని ఒప్పుకున్నాడు. తరువాత ఒక సందర్భంలో వినోద్, తోట శ్రీనులు జీఎస్ఆర్ హాస్పిటల్ వద్ద దేవేంద్రనాథ్‌ను కలిసినప్పుడు ఆళ్ళ సాంబయ్య వీరయ్యపై ఎటాక్ చేయమంటున్నాడని చెప్పగా ఆయన విషయాలు నాకు చెప్పవద్దు, నాకు సంభందం లేదని చెప్పాడు. అప్పటి నుండి వినోద్‌తో ఫోన్ కాంటాక్ట్‌లో లేడు. అంతటా వినోద్ నెల్లూరుకు చెందిన గోళ్ళ రుత్యేంద్రబాబు ఏ నానిని కలిసి వీరయ్యను హత్య చేయవలసిన విషయం గురించి తెలిపారు. ఇద్దరు కలిసి కిరాయి హంతకులైన తువ్వర వంశీకృష్ణ, మన్నెం తేజ ఏ.బన్నీలతో మాట్లాడుకొని అలాగే వినోద్‌కు పరిచయం ఉన్న బెల్లంకొండ వెంకట గౌతం, గౌతమ్ స్నేహితుడైన నాగరాజులతో వీరయ్య చౌదరిని హత్య చేయాలని చెప్పగా వారు అంగీకరించారు.

**అరెస్టయిన నిందితులు:** 1. బోర్లగుంట వినోద్‌కుమార్ (32), కొప్పోలు రోడ్, డ్రీమ్స్ స్కూల్ దగ్గర, ఒంగోలు, 2. తువ్వర వంశీకృష్ణ (28) బాలాజీ నగర్, ఎసయ్య కాలనీ, నెల్లూరు, 3. బెల్లంకొండ వెంకట గౌతం (32) భక్తవత్సల నగర్, కృష్ణ మందిర్ ఎదురు, నెల్లూరు, 4. మన్నెం తేజ (21) దామరమడుగు గ్రామం, బుచిరేడ్డిపాలెం మండలం, నెల్లూరు, 5. మార్టూరి కిరణ్ కుమార్ (39) నేరేడు మిట్ట, హైదరాబాద్, 6. షేక్ సమీర్ (22) చీమకుర్తి, 7. సాంబశివరావు (61) అమ్మనబ్రోలు గ్రామం, 8. వీరగంధం దేవేంద్రనాద్ చౌదరి (30) అమ్మనబ్రోలు గ్రామం, 9. తోటా శ్రీనివాసరావు (40) దాసరివారిపాలెం. పరారీలో ముప్పా సురేష్, ఓబిలి నాగరాజు, గోళ్ళ రుత్యేంద్రబాబులు ఉన్నారు.

### హత్యకు ముందు రెక్కీ

వారిలో గౌతం మూడు సార్లు, నాగరాజు రెండు సార్లు, తేజ, రుత్యేంద్రబాబు ఏ నాని ఒకసారి ఒంగోలు వచ్చి స్థానికంగా ఉన్న లాడ్జీలో కొన్ని రోజులు ఉండి వెళ్లారు. ఆ మేరకు గౌతం, నాగరాజులు వచ్చేటప్పుడు వినోద్ సూచన మేరకు వారి వెంట కత్తులను కూడా తీసుకొచ్చారు. నలుగురు ఒంగోలు వచ్చిన తరువాత, వారికి వసతి కల్పించారు. వినోద్ వారికి కావలసిన సదుపాయాలను మోటర్ సైకిల్‌ను తన వద్ద పనిచేసే షమీర్ ద్వారా సమకూర్చాడు. వినోద్ కిరాయి హంతకులకు మృతుడు వీరయ్యచౌదరి ఇల్లు, ఆఫీస్‌లను చూపించి, ఇంటివద్ద సిసి కెమెరాలు ఉంటాయి కాబట్టి అతనిని తన ఆఫీస్‌లోనే చంపాలని, అతనిని చంపిన తరువాత ఎలా తప్పించుకోవాలి, ఏ రూట్‌లో వెళ్ళాలని కూడా రెక్కి చేసి వీరయ్య చౌదరి కదలికలను ఎప్పటికప్పుడు తోట శ్రీను ద్వారా వినోద్ తెలుసుకొంటూ వీరయ్య హత్యకు అతని సహాయ సహకారాలు తీసుకున్నాడు.

### హత్య జరిగిన తీరు

హత్య జరిగే రోజు 22-04-2025 వీరయ్య ఆఫీస్‌కు వచ్చాడని బూడిద రంగు షర్టు వేసుకొని ఉన్నారనే విషయం తోట శ్రీను వినోద్ ద్వారా పిజీలో ఉన్న కిరాయి హంతకులకు తెలియజేశారు. వినోద్ చెప్పిన మేరకు అప్పటికే కత్తులు, రూ.10 వేల రూపాయల డబ్బులను స్కూటీ డిక్కీలో పెట్టి ఉంచి ఒక ఇంటి ముందు పార్క్ చేసిన స్కూటీని, తోట శ్రీను తీసుకెళ్ళి బులెట్ షోరూం వద్ద పార్క్ చేసి తాళంను స్కూటీలో పెట్టి దానిపై వాటర్ బాటిల్ పెట్టారు. ఆ విషయం వినోద్ కిరాయి హంతకులకు చెప్పగా, వారిలో గౌతమ్ బైక్‌పై మిగతా ముగ్గురు ఆటోలో బొంగుల టీ షాప్ వద్దకు వెళ్లి వీరయ్య కార్యాలయం వద్దకు వచ్చి సుమారు రాత్రి 7.35 గంటల సమయంలో మృతుడు తన ఆఫీస్‌లో వుండగా కిరాయి హంతకులు వంశీకృష్ణ, మన్నెం తేజ ఏ బన్నీ, గౌతం, నాగరాజులు కత్తులతో మృతుడు వీరయ్య ఆఫీస్‌లోనికి ప్రవేశించి కత్తులతో విచక్షణ రహితంగా పొడిచారు. అడ్డువచ్చిన ఆఫీస్ సిబ్బందిని బెదిరించి, అక్కడ నుంచి పారిపోయారు. వీరయ్య హత్యకు ముందు, వినోద్ బంధువైన మార్టురి కిరణ్ ఒకసారి ఒంగోలులోని లాడ్జికి వచ్చి ముద్దాయిలతో ఉండి ప్లాన్‌లో పాల్గొని ఈ హత్య తరువాత, వినోద్‌కు షెల్టర్ ఇస్తానని, ఈ కేసులో పాల్గొన్న ముద్దాయిలకు తనకు తెలిసిన అడ్వకేట్‌లను మాట్లాడతానని భరోసా చెప్పి వెళ్లాడు.

**వస్తువులు స్వాధీనం:** ఏపి27ఏసి-0649 స్పెండర్ మోటర్ బైక్, ఏపి39హెచ్‌సి2628 సుజికి స్కూటీ, వస్తువులు మెబైల్ ఫోన్లు -7, బ్లాక్ కలర్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ బృందాలు గాలిస్తున్న సమయంలో రాబడిన సమాచారం మేరకు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుపై తెలిపిన అదుపులోకి తీసుకున్నారు.

**ఎస్పీ అభినందనలు:** కేసులో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికార, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, సిఐలు ఒంగోలు తాలూకా పిఎస్, మహిళా పిఎస్, సిఐ-సిసిఎస్, ట్రాఫిక్ సిఐ, సిఐ-ఐటి కోర్, మార్కాపురం సిఐ, ఒంగోలు రూరల్ సిఐ, వైపాలెం సిఐ, ఎస్ఐలు ముండ్లమూరు, జరుగుమల్లి, ఎస్ఎన్‌పాడు, పెద్దారవీడు, మద్దిపాడు, కొత్తపట్నం, మార్కాపురం రూరల్, దోర్నాల, ఎస్ఐ సందీప్, ఒంగోలు తాలూకా ఆర్ఎస్ఐ మాల్యాద్రి, ట్రాఫిక్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశ్నించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులోని వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ కళ్యాణోత్సవం



నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,కోవూరు శాస నసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య ఘన స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం ఉలవపాడులోని శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం జరిగింది. ఏటేటా ఉత్సవం నిర్వహించే రథానికి మరమ్మత్తులు రావడంతో మరొక చిన్న రథంలో ఉత్సవం నిర్వహించారు. ఉలవపాడుతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో ఈ రథోత్సవంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి సుదీష్ చంద్ర రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి వెలగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గాదె అన్నం ఆత్మీయ కలయిక



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: వైయస్సార్సీపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ బాపట్ల కమ్మ కళ్యాణ మండపంలో జరి గిన జిట్టా వారి వివాహ మహెూత్సవంలో కలిసిన సందర్భంలో ఇరువురు నేతలు ఎంతో ఆప్యాయంగా పలక రించుకుని యోగక్షేమాల గురించి కాసేపు ముచ్చటించారు. వారితోపాటు బాపట్ల మండలం అప్పికట్ల గ్రామం వైఎస్ ఆర్సిపి నాయకుడు కుర్ర రాంబాబు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కృష్ణ కిశోర్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో దొంతా రంగయ్య కుమారుడు చి. రాజశేఖర్, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దొంతా రంగయ్య కుమార్తె చి.ల.సౌ లక్ష్మి కృష్ణవేణిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి: అడిషనల్ కమిషనర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: రాష్ట్రంలో భూముల రీ సర్వే ప్రక్రియ వేగ వంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన శాఖ అడిషనల్ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి భూముల రీ సర్వే, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల లో భూముల రి సర్వే కార్యక్ర మాన్ని వెంటనే పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో రెండో విడత భూముల రీ సర్వే చేయడానికి ఎంపిక చేసిన గ్రామాల్లో కూడా రి సర్వే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పోరంబోకు భూములను ఆక్రమించుకొని



నివాసముంటున్న వారికి భూములను రెగులైజేషన్ చేయడానికి ప్రభుత్వం జీఓ మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన రెగ్యులేషన్ జీవో ప్రకారం ప్రతిపాదనలు తయారుచేసి భూ పరిపాలన శాఖ కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో రేపల్లె డివిజన్ సంబంధించి 100 మంది లబ్ధిదారులు డొంక పోరంబోకు భూములను ఆక్రమించుకుని నివాసాలు ఉంటున్నారని చెప్పారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నివాస ఏర్పాటు చేసుకున్న వారి వివరాలను పట్టాల మంజూరు నిమిత్తం ప్రతిపాదన తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఘనంగా కమ్మవారి మహిళా ప్రతినిధుల సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం మహిళా ప్రతినిధుల ఆత్మీయ సమావేశాన్ని ఒంగోలు నగరంలో నిర్వహించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమ్మవారి సంఘ ప్రతినిధులతో పాటు మహిళలు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి కమ్మవారి సేవాసంఘం జిల్లా సలహాదారులు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమ్మవారి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ సంఘ సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళుగా కమ్మ కుటుంబీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన తరుణంలో తాము అంత రోడ్డు ఎక్కే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇబ్బంది వచ్చినప్పుడు కాకుండా మొదటి నుంచే సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కమ్మ కులానికి కాకుండా ఇతర కులానికి సేవ చేసినప్పుడు మన ఐక్యత ఇతరులకు తెలుస్తుందని తెలిపారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం రాష్ట్రానికే ఆదర్శం కావాలనీ సూచించారు. రాజకీయాల్లో విబేధాలు ఉండొచ్చు కానీ కమ్మవారి సేవా సంఘంలో చేసేది మాత్రం కేవలం సమాజ సేవే అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార అవార్డు గ్రహీత నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు టి.అరుణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేస్తూ మన కులాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కమ్మవారి సేవా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు వివి.సుజాత మాట్లాడుతూ తాను ఒక స్వచంద సంస్థ నందు పని చేసే క్రమంలో వేలకొద్దీ గ్రామాలు పర్యటన చేసే తరుణంలో అక్కడ ఉండే కొంతమంది కమ్మ సామాజిక వర్గ మహిళలు ఎదుర్కున్న ఇబ్బందులు తెలుసుకున్నప్పుడు మనసు చలించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి, జిల్లా కార్యదర్శి అలా హనుమంతరావు,1కె క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర రావుతోపాటు పలువురు పాల్గొన్నారు.



## 16న ఈదర అంకమ్మ తల్లి తిరునాళ్ల

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదర అంకమ్మ తల్లి తిరునాళ్ల ఈనెల 16న జరగనుంది. అందులో భాగంగా ఇప్పటికే దేవాలయాలను నిర్వాహ కులు అలంకరించారు. అంకమ్మ తల్లి, కాటలంకమ్మ తల్లి, పుట్ట వద్ద,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలకు రంగులు వేయించారు. పరిసర గ్రామాల ప్రజలు ముమ్మరంగ తిరునాళ్ల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతానికి బొప్పుడివారిపాలెం టిడిపి ఆధ్వర్యంలో ఒక ప్రభ, భీమవరం టిడిపి ఆధ్వర్యంలో ప్రభ ఏర్పాటు చేసేందుకు తెలుగు తమ్ముళ్లు సిద్ధమయ్యారు. బొప్పుడి వారి పాలెం, భీమవరం గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు ప్రభలను ఏర్పాటు చేయుటకు జండాలను పాతారు. ఈదర గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.


## పెద్ద పేరు గల డాక్టర్ .. సింపుల్ సిటీ ఆయన నైజం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే టాప్ టెన్ డాక్టర్‌లో ఆయన ఒకరు. యువకులతో సరదాగా గడపటం, పెద్దలను గౌరవించటం ప్రజల సమస్యలు తెలుసుకునే పరిష్కరించటం ఆయన నైజం. ఆయనెవరో కాదు రాష్ట్రంలోనే ప్రముఖ కార్డియాలజిస్ట్ దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. డాక్టర్ సాగర్ బుధవారం నియోజకవర్గంలో పర్యటించి తిరుగు ప్రయాణంలో దర్శి కురిచే రోడ్‌లోనే రోడ్డు పక్కన గల టీ స్టాల్‌లో యువతతో టీ తాగుతూ సరదాగా కనిపించారు. సామాన్య ప్రజానీకంతో నియోజకవర్గ అభివృద్ధి గురించి టిడిపి అభివృద్ధి గురించి మాట్లాడుతూ కనిపించారు. అటు రోగులు సమస్యలను ఇటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం బిజీగా ఉండే డాక్టర్ లలిత్ సాగర్ రోడ్డు పక్కన టీ తాగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే పెద్ద డాక్టర్ అయ్యుండి సమస్యల పరిష్కారాన్ని పై శ్రద్ధచూపి చూపుతూ బిజీగా ఉండే డాక్టర్ లలిత్ సాగర్ సామాన్య ప్రజానీకం దగ్గరికి వెళ్లి పలకరించి తెలుసుకున్న ఏకైక నాయకుడు ఈయనని ఆ ప్రాంతంలో గల ప్రజలు అం టున్నారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండమని సూక్తి డాక్టర్ లలిత సాగర్‌లో కనపడుతుందని, గొట్టిపాటి కడియాల కుటుం బాలకు పదవి కన్నా ప్రజలకు సేవ సేవ చేయా లన్న తాపత్రయం కనబడుతుందని పలువురు అంటున్నారు.

## ఏడుకొండల మృతి చాలా బాధాకరం

**- డాక్టర్ లలిత్ సాగర్**



దర్శి, మేజర్‌న్యూస్: డాక్టర్ రావులపల్లి ఏడుకొండల మృతి చాలా బాధాకరమని ఆయన మృతి తనను దృగ్ బంతి కి గురి చేసిందని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడి యాలు లలిత్ సాగర్ అన్నారుమండలంలోని శామం తాపూడి గ్రామంలో డా. రావులపల్లి ఏడుకొండలు ఫిజి యోథెరపిస్ట్ ఆక్సిడెంట్ కారణంగా మృతిచందగా... విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ వారి గ్రామానికి వెళ్లి మృతిచెం దిన రావులపల్లి ఏడుకొండలు పార్థివ దేహానికి పూలమా లవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు కొంత ఆర్థిక సహాయం చేసి, పార్టీ అండగా ఉంటుందని డాక్టర్ సాగర్ భరోసా ఇచ్చారు.

## సంఘ సభ్యులకు జీవనోపాదులు ఏర్పాటు చేయాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: గ్రామ సంఘాల సహాయకులు స్వయం సహాయక సంఘ సభ్యులకు జీవనోపాదులు ఏర్పాటు చేయించాలని వెలుగు ఏపీఎం బొర్రా సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిఓల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ శ్రీనిధి, ఉన్నతి సిఐఎఫ్, బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించే విధంగా చూడాలని వివిఓలకు సూచించారు. గ్రూపుల ఆర్థిక లావాదేవీలను ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. నమోదు చేసిన వివరాలు నిర్ణీత ఫార్మేట్లో పొందుపర చాలని తెలిపారు. దీనికి సంబంధించిన ఒక్కో గ్రూపు ఐదు ఫార్మేట్లు తప్పులు లేకుండా చెయ్యాలని తెలిపారు. గ్రూపులో ప్రతి సభ్యురాలు అవసరాలు గుర్తించి, జీవనోపాదుల ప్రణాళికలు తయారు చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవసేనకుమారి, వెలుగు సీసీలు నాటారు వెంకట్రావు, కసు కుర్తి శ్రీను, కోటేశ్వరమ్మ, కవిత, ద్రాక్షాయణి, మాధవ్, ధనమ్మ, వివోఏలు పాల్గొన్నారు.

## గ్రానైట్ క్వారీ నిమిత్తం అర్జీలు స్వీకరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతునిపాడు గ్రామ సర్వే నెంబర్ 299 నందు 21 హెక్టార్లను మిడ్వెస్ట్ కంపెనీ వారు గ్రానైట్ క్వారి నిమిత్తం లీజ్‌కు అర్జీ దాఖలు పరచి ఉండగా పలు శాఖల అనుమ తులు పూర్తి అయ్యాయని ప్రస్తుతము ఆ దస్త్రము కాలుష్య నివారణ శాఖ దగ్గర కలదు. అందు నిమిత్తం కాలుష్య నివారణ శాఖ ఒంగోలు ఈనెల 15వ తేది గురువారం ఉద యం 10గంటలకు హనుమంతుని పాడు మండలం హను మంతునిపాడు గ్రామం పని ప్రదేశం సర్వే నంబర్ 299 దగ్గర పబ్లిక్ హియరింగ్ నిర్వహి స్తారన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి గారు, కాలుష్య నివారణ శాఖ అధికారులు, తహసిల్దార్, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్‌జివోలు పాల్గొంటార న్నారు.





# వైభవంగా కె.వి.పాలెం 'ప్రసన్నాంజనేయస్వామి' తిరునాళ్ల

**పోటెత్తిన భక్తజనం**
**సుమారు 5,000మంది భక్తులకు అన్నదానం**
**ఆకట్టుకున్న కరెంటు ప్రభలు**
**భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని కెవి పాలెం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 24వ వార్షిక తిరునాళ్ళ బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే ప్రసన్నాంజనేయ స్వామికి అభిషేకాలు, అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు పోటెత్తారు. స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన షుమారు 5000మందికి భక్తులకు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంకమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు.

**ఆకట్టుకున్న కరెంటు ప్రభలు....**

కె.విపాలెంలో ప్రసన్నాంజనేయ స్వామి వార్షిక తిరుణాల సందర్భంగా వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరెంట్ ప్రభలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టిడిపి ఆధ్వర్యంలో కరెంటు ప్రభ, వైసిపి పార్టీ ఆధ్వర్యంలో కరెంటు ప్రభ ఏర్పాటు చేశారు. ఆయా కరెంటు ప్రభలపై పోటా పోటీగా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయా పార్టీల కరెంటు ప్రభలపై ప్రజా ప్రతినిధులు నాయకుల ప్రసంగాలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. సిపిఎం మరియు జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభల స్టేజీలపై సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను అలరింపచేశాయి.

**భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు**


కె.వి.పాలెంలో శ్రీప్రసన్నాంజనేయ వార్షికోత్సవ తిరనాళ్ళకు భక్తులు పోటెత్తారు. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చీమకుర్తి సీఐ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఏపీఓ మోషే



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని పుల్లలచెరువులో జరుగుతున్న ఉపాధి పథకం పనులను ఉపాధి హామీ ఏపిఓ పల్లెపోగు మోషే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ రోజుకు రూ.300 కూలీ గిట్టుబాటు అయ్యేలా పనిచేయాలని సూచించారు. సిబ్బంది కూడా వారిని ప్రోత్సహించి సకాలంలో పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. వంద రోజులు పని పూర్తిఅయ్యేలా పని కల్పించాలని సిబ్బందికి ఏపీఓ సూచించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించి, వలసలను నివారించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పనులను నిర్వహిస్తున్నట్లు ఎపీవో అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఉపాధి సిబ్బంది, మేట్లు, కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండాకాలం దృష్ట్యా కూలీలు జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేయాలని ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉపాధి కూలీలకు తగిన వసతులు కల్పించాలన్నారు. మేట్లు అందరూ పని ప్రదేశంలోనే కూలీలకు మాస్టర్లు ప్రతి రోజు వేయాలని అన్నారు. పనికి వచ్చిన వారికి మాత్రమే హాజరు వేయాలని ఆదేశించారు. అవినీతికి తావులేకుండా పనులు జరగాలని బోగస్ మాస్టర్లు నివారించాలని ఆయన చూచించాడు.అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.టెక్నికల్ రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున పాల్గొన్నారు.

## ఏపీ లైవ్ స్టాక్ ఏజెన్సీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిందాభాష




పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ ఏసి ఛైర్మన్ గా జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ను బుధవారం మైనార్టీ యువ నాయకులు ముల్లా జిందా బాషా కలిశారు. అనంతరం రియాజ్ కు జిందా బాషా బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మెరుగులు సేవలు అందించాలని జిందాబాషా ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## క్విస్ ఫిజికల్ డైరెక్టర్‌కి బెస్ట్ పీడీ అవార్డు

– జేఎన్‌టీయూకేలో క్విస్ విద్యార్థులకు సన్మానం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.కోటేశ్వరరావుకి బెస్ట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పర్సన్ అవార్డు లభించింది. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడలో నిర్వహించిన విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ లో కోటీకి ఈ అవార్డు ప్రదానం చేశారు. విద్యార్థులు వివిధ పోటీల్లో సత్తాచాటేలా ఉత్తమంగా తీర్చిదిద్దినందుకు కోటికి బెస్ట్ ఫిజికల్ పర్సనల్ అవార్డు ఇచ్చారు. ఆయనతో పాటు యూనివర్సిటీ స్థాయిలో స్పోర్ట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా అవార్డుల ప్రదానం చేశారు. ఎన్. మహేంద్ర, ఎస్ కే కరిముల్లా, పి. మణికంఠ, టి. భార్గవిలకు సన్మానం చేశారు. వారికి ప్రశంస పత్రాలు అందించి ప్రోత్సహించారు. ఇక బీటెక్ మూడో ఏడాది చదువుతున్న భార్గవి కిక్ బాక్సింగ్‌లో వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆమెను ప్రోత్సహిస్తూ రూ.20,000నగదు బహుమతి కూడా అందించారు. అవార్డులు పొందిన పీడీ కోటి, విద్యార్థులను విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి, ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అభినందించారు. తమను అన్ని విధాల ప్రోత్సహిస్తున్న కాలేజి యాజమాన్యానికి కోటేశ్వరరావు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలి

**వెలుగు ఏపీఎం ఎం.హనుమంతరావు**




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హత గల మహిళలందరికీ చేరువ చేయాలని, ఆ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వెలుగు ఏపీఎం ఎం.హనుమంతరావు కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక లావాదేవీలను గుర్తించి వారికి అవసరమైన సమయంలో రుణాలు మంజూరు చేసేందుకు రుణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. దీంతోపాటు సంఘ సమావేశం నిర్వహించే ముఖచిత్రా లను మొబైల్ బుక్ కీపింగ్ లో నమోదు చేయాలన్నారు. సంఘ సమావేశ స్థలాన్ని జియో ఫినిషింగ్ చేయడంపై సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 20 తేది లోపు కార్యక్రమాలను పూర్తి చేసి వివరాలను ఎంసిపి యాప్‌లో నమోదు చేయాలన్నారు. అందుకోసం అవసరమైన సంఘాల పొదుపులు, అప్పులు, లోన్లు లావాదేవీలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు కే.కోటేశ్వరరావు, కె.రత్నకుమారి, అకౌంటెంట్ జి.మార్తమ్మ, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## వైద్యశాలలో సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్‌కు వెళ్లిన దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు

**ప్రజా ఫిర్యాదుల వేదికలో జాయింట్ కలెక్టర్‌కు విన్నవించిన మదర్‌వలి**



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లాలోని పలు వైద్యశాలలో సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్లకు వెళ్లిన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు మదర్ వలి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక భవనంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకు ఆయన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు.ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ లకు హాజరైన దివ్యాంగులు సరైన సౌకర్యాలు ఆసుపత్రి సిబ్బంది కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నడవలేని శారీరక దివ్యాంగులు వైకల్య నిర్ధారణ పరీక్షలకు వచ్చినప్పుడు వారికి వీల్ చైర్లు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు. కొన్ని ఆసుపత్రులలో మంచినీటి వసతులు కల్పించకపోవడంతో వెరిఫికేషన్ కు వచ్చిన దివ్యాంగులు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల అక్కడ మంచినీటి వసతి లేకపోవడంతో నడవలేక చాలా దూరం వెళ్లి మంచినీరు కొనుక్కొని తాగవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కొన్ని ఆసుపత్రులలో కూర్చోవటానికి కుర్చీలు చాలా తక్కువగా ఉండటంతో ఎక్కువమంది దివ్యాంగులు నుంచో లేక క్రింద కూర్చోవటానికి ఉన్న ప్రదేశం సరిపోక తీవ్ర ఇక్కట్లు పడ్డారని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు కూడా ఒక్కరో లేక ఇద్దరో ఉండటంవల్ల ఎక్కువమంది దివ్యాంగులు వచ్చినప్పుడు చాలా సమయం పడుతుందని ఆరోపించారు. మరీ ముఖ్యంగా ఒక్కరోజు ముందుగా సచివాలయం సిబ్బంది దివ్యాంగులకు మరుసటి రోజు వైద్య పరీక్షలు ఉన్నాయని నోటీస్‌లు అందజేయడంతో దివ్యాంగులు తీవ్రవత్తిడికి లోనవుతున్నారన్నారు. కనీసం వారం ముందుగా నోటీసులు ఇచ్చినట్లయితే ఒకరో ఇద్దరో సహాయకులను తీసుకొని వెళ్ళటానికి సమయం సరిపోతుందని పేర్కొన్నారు. పలు ప్రాంతాల నుండి తమకు వచ్చిన సమాచారం ప్రకారం చాలాచోట్ల దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస వసతులు కల్పించకుండా రోజుకు 70కి పైగా దివ్యాంగులను వైద్య పరీక్షలకు హాజరవ్వమని నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం పై విషయాలను ఒకసారి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మందుల. కృష్ణ, సయ్యద్. రజాక్ పాల్గొన్నారు.

## పుట్ట వారిపాలెంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామసభ



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పుట్టవారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామసభను నిర్వహించారు ప్రకృతి వ్యవసాయ సేద్యంలో నవధాన్యాలను పండించుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను పొందవచ్చునని వక్తలు పేర్కొన్నారు గ్రామ సర్పంచ్ సంతమాగులూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నిబోయిన గురు యాదవ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం గ్రామంలోని వీధులలో ప్రకృతి వ్యవసాయ సేద్యంచేయాలని కాషాయాలను ఉపయోగించుకొని వ్యవసాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గంగమ్మ తిరునాళ్ళకు భారీ పోలీసు బందోబస్తు: డిఎస్పీ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 16న పీసీపల్లి మండలం వెంగలాపురం గ్రామం సమీపంలో గల శ్రీ పాలేటి గంగమ్మ తిరునాళ్ల సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కని గిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో బుధవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ తిరునాళ్ళకు ఒక డిఎస్పీ, 6 మంది సీఐలు, 23 మంది ఎస్సైలు, 200 మంది పోలీసు సిబ్బంది, 6 డ్రోన్ కెమేరాల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సంవత్సరం తొమ్మిది ప్రభలు, ఒక కోలాటం కార్యక్ర మాలు ఏర్పాటు




చేసినట్లు తెలిపారు .తిరునాళ్లకు వచ్చే వాహనదారులు అందరూ(ట్రాక్టర్లు, కార్లు, బైకులు)తమ తమ వాహనాలను పోలీసు వారు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా 16వ తేదీన సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి మూడు గంటల వరకు కనిగిరి నుండి కందుకూరు వైపు వెళ్లే వాహనాలను పామూరు మీదగా కందుకూరు వెళ్లవలసిందిగా, అలాగే కందుకూరు నుండి కనిగిరి వచ్చే వాహనాలు కూడా కందుకూరు పామూరు మీదగా కనిగిరి రావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రబల కమిటీ వారికి డిఎస్పి ఇచ్చిన సూచనలు పాటిస్తూ, సౌండ్ సిస్టంను అధికంగా పెట్టడం గానీ, మైకుల దిశను మార్చి వేరే వారికి ఇబ్బందులు కలిగించడం గానీ, అశ్లీల నృత్యాలను ప్రదర్శించడం గాని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అట్టి ప్రభ కమిటీ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, పీసీపల్లి ఎస్సై బాలకోటయ్య ఉన్నారు.

## దివ్యశ్రీని అభినందించిన ఎమ్మెల్యే కొండయ్య



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని సజ్జా దివ్యశ్రీకి బుధవారం చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య అభినందనలు తెలిపి ఐదువేల రూపాయలు పారితోష్కాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు కనిగిరి నుండి ప్రత్యేక బస్సులు



కనిగిరి, మేజర్‌న్యూస్: గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమ స్థానమైన కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు ఏపీఎస్ఆర్టీసీ కనిగిరి డిపో నుండి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం తెలిపారు. భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం కనిగిరి డిపో నుండి ఈనెల 17న శనివారం, 23న శుక్రవారం రాత్రి 9 గంటలకు సరస్వతి పుష్కరాలకు సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరుతుందని తెలిపారు. ఈ ప్రత్యేకమైన యాత్రలో కాళేశ్వరం, రామన్న దేవాలయాలు, వరంగల్ భద్రకాళి, వేయి స్తంభాల గుడి దర్శించవచ్చునని అన్నారు. వీటన్నిటికీ కలిపి టిక్కెట్ ధర రూ.2210లు, భక్తుల కొరకు ఏపీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అడ్డగోలుగా అక్రమ మద్యం అమ్మకాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండ లంలో వైన్ షాపుల ఆగడాలకు అం తులేకుండా ఉంది. అపరిమితంగా మద్యం అమ్మకాలు ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగించడం గమనార్హం. ఇది చాలదన్నట్లు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు టీ కొట్లలో కూడా మద్యం అమ్మకాలను నిర్వహిస్తున్నారు. పలు పత్రికల్లో మద్యం అమ్మకాల గురించి కథనాలు వస్తున్న అధికారులు పట్టనట్లు ఉండటం మద్యం వ్యాపారులకు అవకాశంగా మారింది. వేటపాలెం కూడలిలో గాయత్రి వైన్స్ వద్ద మద్యం ప్రియులు ఆరు బయట అరుగులపై చేరి ఆరు గంటలకే మద్యం సేవించడం దినచర్యగా మారింది. ఈ పరిస్థితి మారేదెన్నడు అని ఆ పరిసర ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి హుండీ ఆదాయం 14.28 లక్షలు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ లెక్కింపు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు జరిగింది. 60 రోజులకు గాను 14,28, 554 రూపాయల ఆదాయం సమకూరింది. మేదరమెట్ల గ్రూపు దేవస్థానముల కార్యవర్యాహణాధికారి వాసు, ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు, ఔత్సాహికులు ఉన్నారు.

## గుంటలో పడి యువకుడికి గాయాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: తెనాలి పట్టణానికి చెందిన ఓగిరాల శశి కుమార్ (16) పది పరీక్షలు ఫలితాలు విడుదలైన అనంతరం తండ్రి రాంబాబు మేనత్త ఇంటికి వేసవి సెలవులు నిమిత్తం సరదాగా గడుపుటకు బాపట్లకు వచ్చాడు. చిన్నఅమ్మమ్మ ఇంటి మీది పరిసరాల్లో ఉన్న విద్యార్థులతో స్నేహం ఏర్పడి ఆడుకోవడానికి మున్సిపల్ హై స్కూల్ క్రీడా ప్రాంగణానికి స్నేహితులతో కలిసి సైకిళ్లపై వస్తున్న క్రమంలో మూలపాలెం రోడ్డు టీ టైం వద్ద ఒక్కసారిగా కారు ఎదురు రావడంతో సైకిల్ను పక్కకు తిప్పాడని పక్కనే ఉన్న గుంటలో పడి గడ్డం కు కాలుకు చాతికి గాయాలయ్యాయి.తోటి స్నేహితులు బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం అందించారు.

## పాత నేరస్థులకు అవగాహన సదస్సు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారా త్రాగడం వలన కిడ్నీలు పాడైపోయి క్రమక్రమనా ఒంట్లో ఉన్న అన్ని అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉందని ఎక్సైజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సూపర్నెంట్ బి. వెంకటేశ్వర్లు సూచించారు. నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎక్సైజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ఆదేశాల మేరకు బుధవారం నిజాంపట్నం మండలం దిండి పంచాయితీ పరిధిలో నాటు సారా ప్రభావిత ప్రాంతాలైన అధవల, పరిశవారిపాలెం, జంపని వారిపాలెం, యేమినేనివారిపాలెం, మరియు కేసనవారి పాలెంగ్రామాలలో ఎక్సైజ్ మరియు ఎల్ఫోర్స్మెంట్ నగరం, బాపట్ల, రేపల్లే, ఎక్సైజ్ అధికారులు మరియు వారి సిబ్బందితో పాత ముద్దాయిల ఇళ్లలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. అదవల గ్రామంలో రూట్ వాచ్ నిర్వహించి నాటు సారా తయారీపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాత ముద్దాయిల కోసం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో నాటుసారా తయారు చేసేవారు లేదా అమ్మే వారిపై నిరంతరం నీగా ఉంటుందన్నారు. అలాగే వారికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యన్యమయ మార్గాల గురించి వివరించారు. నగరం ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమాచారం ఇచ్చే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడులలో స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో చిన్నతనం నుండే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపజేసినట్లయితే వారు ఉన్నతంగా ఎదగగలరని ప్రకాశం బాలోత్సవ ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం అన్నారు. స్తానిక సుందరయ్య భవన్‌లో జేవీవి ఐద్వా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకాశం బాలొత్సవం ఆరవ రోజు బుధవారం బాలొత్సవ్ ప్రధాన కార్యదర్శి కే సుబ్రమణ్యం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిట్టి చిట్టి సైన్స్ ప్రయోగాలను పిల్లల చేత చేయించడం జరిగింది. కాయిన్ మాయం చేయడం, బెలూన్ రాకెట్, గాలి తీయగానే లాగితే కదిలే ధర్మకోల్ గొలుసు లాంటి పది రకముల ప్రయోగాలను విద్యార్థుల చేత చేయించారు. వేసవి వినోదం ద్వారా విద్యార్థుల్లోని అంతర్గత శక్తులను వెలికి తీయవచ్చునని వారి అభిరుచులను బట్టి అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి విద్యార్థులు పాల్గొన్నారు.

## కేవిపి రామచంద్రరావుని కలసిన పగడాల రంగస్వామి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సలహాదా రుడు కెవిపి రామచంద్ర రావుని కలిసిన పగడాల రంగస్వామి గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పగడాల రంగస్వామి ఆయనతో మర్యాదపూర్వకంగా కలిసి ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గురించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు ఆయన వివరిం చాడు. రాహు ల్ గాంధీ నాయ కత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వం తీసుకు రా వడానికి కె.వి.పి పెద్దలను ముందుకు రావాలని రంగ స్వా మి ఆయనను కోరారు. ఆంధ్ర ప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయాలని ఆయనతో కొన్ని విష యాలు ఆయన ఆఫీసులో హైదరాబాదులో మాట్లాడారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఉపాధి హామీ సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటు వంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.




## గాయత్రీ బిర్యాని పాయింట్‌లో తనిఖీలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద గల గాయిత్రి బిర్యాణి పాయింట్‌లో కల్తీ ఫుడ్, కల్తీ చికెన్, మటన్ ఫుడ్ విక్రయాలు జరుగుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో బయట పడ్డ అపరిశుభ్ర నిల్వాలు, ఫుడ్ ప్రోడక్ట్, ఆహార పదార్ధాలు ఉన్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దంతరపల్లి గ్రామ సమీపంలో లారీ ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి మృతి చెందాడు. ఇతడు కడప జిల్లా కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాచకొండ రంగరాజుగా పోలీసులు గుర్తించారు. మృతుడు గొర్రెల వ్యాపారం చేస్తుంటాడని బంధువులు తెలిపారు. రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని గిద్దలూరు అర్బన్ సీఐ కే.సురేష్ తెలిపారు.

## కౌలు రైతు కార్డులను పొందవచ్చు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కవులు రైతులు అందరూ కవులు రైతు కార్డులను త్వరలో పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి కారంకి లక్ష్మీ ప్రసన్న అన్నారు.మండల కేంద్రమైన భ ట్టిప్రోలులో ని అద్దెపల్లి రైతు సేవా కేంద్రంలో బుధవారం కౌలు రైతు కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఏవో లక్ష్మీ ప్రసన్న ఏవో లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ కౌలు రైతు కార్డు పొందిన ప్రతి రైతుకు ప్రభుత్వ పరంగా అనేక రాయితీలు లభిస్తాయని ఆమె తెలిపారు.అదేవిధంగా సబ్సిడీపై విత్తనాలు,ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వ పరంగా నష్టపరిహారాలు అందుతాయని తెలిపారు.వీఆర్వో కస్తూరి లక్ష్మి రామకృష్ణ మాట్లాడుతూ కవులు రైతు కార్డులు అందించేందుకు రెవిన్యూ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు ఎడ్ల జయసిలరా వు,సువ్వా బాబురావు,విఏ ఏ రజిని తదితర రైతులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com



# చీరాలలో టిడిపి దెబ్బకు కంగుతిన్న వైసీపీ





**మున్సిపల్ అవిశ్వాసంపై నెగ్గిన టీడీపీ**
**పదవులు కోల్పోయిన చైర్మన్, వైస్‌చైర్మన్లు**
**వీడిన చీరాల చైర్మన్ పీఠం ఉత్కంఠత**

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో టిడిపి దెబ్బకు వైసిపి పార్టీ కంగుతుంది. కూటమి కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై పదవులను కోల్పోయింది. దింతో బుధవారం చీరాలలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు సమక్షంలో నిర్వహించిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది. మాల కొండయ్యతో పాటు ఎంపీ కృష్ణప్రసాద్ హాజర య్యారు. ఇక మొత్తం 33 మంది కౌన్సిల్ సభ్యులలో 26 మంది సభ్యులు చైర్మన్ శ్రీనివాసరావుకు, 27 మంది వైస్ చైర్మన్ జైసన్ బాబుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో వారిద్దరు పదవులు కోల్పో యారు. ఇక చీరాల మున్సిపాలిటీ కూడా కూటమి ఖాతాలో పడటంతో శ్రేణులు మున్సిపల్ కార్యాల యం ఎదుట సంబరాలు జరిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ నాలుగేళ్ల పాటు చీరాల మున్సిపాలిటీలో వైసీపీ చేస్తున్న అరాచకాలకు స్వస్తి చెప్పేందుకే మెజార్టీ కౌన్సిలర్ల మద్దతుతో అవిశ్వాస నిర్ణయంపై పట్టు సాధించామ న్నారు. చీరాల మున్సిపల్ కార్యాలయాన్ని వైసీపీ వేదికగా మార్చుకుని అనేక కార్యకలపాలకు పాల్పడుతూ వచ్చారన్నారు. అయితే గతంలో అనేకసార్లు తీరు మార్చుకోవాలని చెప్పినప్పటికీ వారి విధానం ఏమాత్రం మారలేదని చివరికి టిడిపిలోకి ఆహ్వానించి అనేక అవకాశాలు ఇచ్చినా చైర్మన్ మొండిగా వ్యవహరించడంతో చివరికి అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందన్నారు. ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ చైర్మన్, వైస్ చైర్మన్‌లు గత నాలుగేళ్లగా కౌన్సిలర్లను తీవ్రంగా ఇబ్బందు లకు గురిచేయడం, దీనికి తోడు పట్టణ అభివృద్ధికి అవరోధాలుగా మారడంతోనే వారిపై అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, సిఐలు సుబ్బారావు, నాగభూషణం, ఎస్సైలు రాజ్యలక్ష్మి, హరిబాబు, వెంకటేశ్వర్లు, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల విస్తీర్ణల నమోదులపై తనిఖీలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని దిరిశవంచ రెవెన్యూ గ్రామంలోని నిర్ణీత 20 సర్వే నెబర్లను కేంద్ర, రాష్ట్ర గణాంక శాఖ అధికారులు, వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది సమక్షంలో బుధవారం తనిఖీ చేయడం జరిగింది. భూముల వాస్తవ వినియోగాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఖరీఫ్, రబీ సీజన్లలో సదరు భూములలో రైతులు ఏ పంట వేశారు. వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూశాఖ ఈ క్రాప్ ద్వారా ఏ పంటలు నమోదు చేశారనే విషయాలపై తనిఖీ చేసి పైరుల వివరాలను బేరీజు వేసి గ్రామ స్థాయి సిబ్బందికి పంటల నమోదుపై సూచనలు ఇచ్చారు. కేంద్ర గణాంక శాఖ జేడి శ్రీనివాసరావు మాట్లాడుతూ దిరిశవంచ గ్రామాన్ని 4 క్లస్టర్లుగా విభజించడం జరిగిందన్నారు. ఒక్కొక్క క్లస్టర్ నుండి 5సర్వే నంబర్లను ఎంపిక చేసి ఆ నంబర్లలో రైతులు ఏ పంటలు పండించారు. వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ అధికారులు ఏఏ పంటలు ఈ క్రాఫ్ ద్వారా నమోదు చేశారు అనే విషయాలపై తనిఖీ చేసినట్లు తెలిపారు. పంటలు వేయనటువంటి భూముల వాస్తవ స్థితిగతులను కూడా ప్రతి సంవత్స రం రబీలో నమోదు చేసి మొత్తం విస్తీర్ణంలో ఏఏ వర్గీకరణ క్రింద ఎంత భూమి ఉన్నది అనే విషయాన్నీ రాబట్టాల్సిన ఆవశ్యకత ఉందని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఓ వినోద్ తారా సింగ్, రామకృష్ణ, రాష్ట్ర గణాంక శాఖ అధికారులు జివి ప్రసాదరావు, సుధాకర్, రమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి జ్యోష్ణ, విఆర్వో ప్రసాద రెడ్డి, వ్యవ సాయ సహాయకులు రాజేష్, గ్రామ సర్వేయర్ ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ పరిధిలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని సమస్యలపై నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నగర పంచాయతీ లోని అన్ని ప్రాంతాలలో కలియ తిరుగుతూ అక్కడి ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నగర పంచాయతీ పరిధిలోని తూర్పు పాలెంలో పారిశుద్ధ్యం మరియు మంచినీటి సరఫరా గురించి స్థానికులతో కమిషనర్ నారాయణ రెడ్డి స్వయంగా కలిసి మాట్లాడారు. అక్కడి సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు ,బిజెపి నాయకులు పార్థసారధి, టిడిపి నాయకులు ముల్లా జిలాని, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చీమకుర్తిలో వడదెబ్బకు టైలర్ మృతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: వడదెబ్బకు చీమకుర్తి పట్టణంలో టైలర్ తాటికొండ వెంకటరావు (80) మృతి చెందారు. టైలర్ వృత్తిగా జీవనం కొనసాగిస్తూ బాంబే టైలర్‌గా తాటికొండ వెంకట్రావు పేరుపొందారు. ఈయనకు భార్య మృతి చెందగా ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్దకూతురు కరోనాలో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## 17న ఎమ్మెల్యే ఉగ్ర ఉచిత కంటివైద్య శిబిరం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈనెల 17వతేది శనివారం కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపిఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 17వతేది శనివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రి నందు కంటి ఆపరేషన్లు చేయిస్తారని కంటి సంబందిత వ్యాధిగ్రస్థులు ఉచిత కంటి వైద్యశిబిరం ఉపయోగించుకోవాలని అదేవిధంగా గత నెల 19వతేది కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఐ క్యాంపు నందు సమీక్ష నిర్వహిస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జోసఫ్ కుమార్ మండలంలోని అన్ని శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులును ఆదేశించారు. వెలుగు, ఎన్ఆర్ ఇజిఎస్ సిబ్బందికి సంబంధించి 595 కాంపోస్ట్ పిట్ లను లక్ష్యంగా ఇచ్చారు. పండ్ల తోటలకు కావలసిన చిన్న సన్నకారు రైతులను గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఇంచార్జి ఎంపీడీవో వి. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విజయవాడ ఎపిటీఎఫ్ ధర్నాలో మండల నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జీఓ నెంబర్ 19 ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన 9రకాల పాఠశాలల వ్యవస్థని ఉపసంహరించుకోవాలని అదేవిధంగా ఉపాధ్యాయుల డిమాండ్ల సాధనకోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటీఎఫ్) రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో బుధవారం విజయవాడ ధర్నాచౌక్ వద్ద జరిగిన ఎపిటీఎఫ్ ధర్నాలో మండల ఎపిటీఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు ఎపిటీఎఫ్ మండలశాఖ ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అన్నిప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి ఐదు తరగతులు ఉండేలా ఆదర్శ పాఠశాలలు ఉండాలని ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లును కొనసాగించా లని అదేవిధంగా అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని 1నుండి 5తరగతులు హైస్కూలుకు అనుసంధానం ఆలోచనను విరమించు కోవాలని తదితర డిమాండ్లపై ధర్నా చేసినట్లు ఎపిటీఎఫ్ నాయకులు తెలి పారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు యస్‌జిటి పోస్టులు మంజూరు చేయాలని పెండింగులో ఉన్న మూడు డిఏలు విడుదల చేయాలని 12వ పిఆర్‌సి ప్రక టన విడుదలచేసి 11వ పిఆర్‌సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని సిపి యస్ రద్దు చేయాలని ధర్నా చేసినట్లు ఎపిటీఎఫ్ నాయకులు అన్నారు. ధర్నా లో మండలం నుండి పాల్గొన్న వారిలో పి.మాలకొండయ్య, బి.చిన్ననారా యణ, షేక్ చాంద్ బాషా, జి.శ్రీహరి, సయ్యద్ ఖాజారంతుల్లా ఉన్నారు.

## చీమకుర్తిలో గ్రానైట్ లారీ సీజ్



చీమకుర్తి, మేజర్ న్యూస్: ఎలాంటి రికార్డు లు, ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో అక్రమంగా గ్రానైట్ ముడి రాయిని తరలిస్తున్న ఏపి39 టివై 2246 లారీని గంగ కాటా వద్ద బుధవారం ఉదయం పట్టుకొని గ్రానైట్ లారీని సీజ్ చేసి చీమకుర్తి పోలీస్ స్టేషన్ తరలించినట్లు స్టేట్ టాక్స్, జీఎస్టీ డిపార్ట్మెంట్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి నుండి మైనింగ్‌శాఖ, సేల్స్ టాక్స్ సంయుక్తంగా తనిఖీలు చేస్తున్నామని అందులో భాగంగా బుధవారం ఉదయం మర్రిచెట్ల పాలెం నుండి ఎలాంటి బిల్లులు లేకుండా గ్రానైట్ ముడీ రాయితో అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని గ్రానైట్ ఫ్యాక్టరీకి తరలిస్తుండగా, గంగ కాటా వద్ద సీజ్ చేయడం జరిగిందని, ఈ విషయాన్ని మైనింగ్ శాఖకు రాస్తున్నామని, వారి నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని జిఎస్టి శాఖ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాసరావు తెలిపారు.

## కాశినాయన ఆశ్రమంలో భోజనం ఏర్పాటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నరవ రోడ్ గిద్దలూరు నందు ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్న విషయం అందరికి తెలిసినదే. ఈ బుధవారం దాత విశ్రాంత సూపర్డెంట్ పాలుగుల్ల కాశిరెడ్డి మరి ధర్మపత్ని రాజ్యం కుటుంబ సభ్యులు ఈరోజు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ కాశినాయన వేలాది మందికి భోజనం ఏర్పాటు చేసే వారన్నారు నేను కూడా కాశినాయన బాటలో నా వంతుగా ఈ బుధవారం పేదల కోసం భోజనం ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. దాత పాలుగుల్ల కాశిరెడ్డి దర్మపత్ని రాజ్యంకి శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన సేవాశ్రమం తరపున కమిటీ, బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల







# షేక్ రియాజ్‌కు అభినందనలు వెల్లువ

- రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి చేపట్టి తొలిసారి ఒంగోలుకు వచ్చిన షేక్ రియాజ్
- సాదర స్వాగతం పలికిన జనసేన శ్రేణులు
- ఎమ్మెల్యే దామచర్లతో పాటు కూటమి నేతలు అభినందనలు
- కంది రవిశంకర్ ఆధ్వర్యంలో రవి ప్రియమాల్‌లో రియాజ్‌కు ఘన సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన ఉమ్మడి ప్రకాశం జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్‌కు అభినంద నలు వెల్లువెత్తున్నాయి. నామినేటెడ్ రాష్ట్ర పదవి చేపట్టి తొలి సారి ఒంగోలు వచ్చిన షేక్ రియాజ్‌కు ఒంగోలు జనసేన శ్రేణులు సాదర స్వాగతం పలికారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్‌తో పాటు కూటమి నేతలు రియాజ్‌కు అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. బిజేపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు తన బృందంతో పార్టీ కార్యాలయానికి వెళ్లి తన అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. అదే విధంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జనసేన నేతలు,



కూటమి నేతలు షేక్ రియాజ్‌కు అభినందనలు తెలియజేశారు.

**కంది రవిశంకర్ ఆధ్వర్యంలో...**

ఒంగోలులోని రవి ప్రియ మాల్‌లో ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ నియమితులైన సందర్భంగా రవిశంకర్ గ్రూప్ అధినేత ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కంది రవి శంకర్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. కేక్ కట్ చేపించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్ సింగరాజు రాంబాబు, ఒంగోలు మార్కెట్‌యార్డ్ మాజీఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ రియాజ్ పవన్‌కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం మొదటి నుండి కష్టపడి పని చేశాడని అలాంటి వ్యక్తికి పవన్ కళ్యాణ్ పదవి ఇచ్చి గౌరవించడం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, కందుకూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు దేవళ్ళ భాస్కరరావు, పర్చూరు నియోజకవర్గ జనసేన నాయకులు శంకర్‌శెట్టి చిరంజీవి, దర్శి నియోజకవర్గ నాయకులు కొండారు వెంకటేష్,ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ నియోజకవర్గల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దర్శి అభివృద్ధిలో మరో ముందడుగు

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీగా ఉన్న దర్శి మనకూటమి ప్రభుత్వంలో గ్రేడ్ – 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేయడం శుభ పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకి దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. దర్శి పట్టణ అభివృద్ధి లో ఇది ఒక ముందడుగుగా ఆమె అభిప్రాయపడ్డారు. దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న తన కలకు మున్సిపాలిటీ గ్రేడ్ – 2 గా అప్ గ్రేడ్ అవ్వడం సహకారం చేస్తుందన్నారు. ఇక పట్టణం రోడ్లు, డ్రైన్లు మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి వసతి, పార్కుల సుందరీకరణ, రైతుబజార్ల ఏర్పాటు ఇలా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ఇవన్నీ మన కూటమి ప్రభుత్వంలో సాధ్యమ న్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి నిధులు మంజూరయ్యా యన్నారు. అదేవిధంగా మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ పది నెలల కాలంలో నాలుగు కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరలో మినీస్టేడియం కూడా రూపుదిద్దుకో నుందన్నారు. ఇలా దర్శి పట్టణాన్ని సెంట్రల్ లైటింగ్ డివైడర్లు మార్కుల ఆధునీకరణ వంటి సుందరీ కరణ పనులు చక చకా జరుగుతాయని అందుకు తాను నిరంతరం ప్రజల ఆకాంక్షల కనుగుణంగా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని డాక్టర్ లక్ష్మీ వివరించారు. 5 సం!!ల వైసీపీ పాలనలో దర్శి పట్టణం తీవ్ర నిర్లక్ష్యానికి గురి అయ్యిందన్నారు.

## తప్పిన పెను ప్రమాదం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్ల మూరులో పెను ప్రమాదం తప్పింది.అద్దంకి దరిశి రోడ్‌లో 11 కెవి విద్యుత్ వైర్ తెగి రోడ్డు మీద పడింది. ముండ్లమూరు నుండి జామాయిల్ లోడ్‌తో అద్దంకి వైపు వెళుతున్న లారీలోని కట్టెలు తగిలి సినిమా హాల్ దగ్గరలో 11 కేవీ విద్యుత్ వైరు తెగిపోయింది. ఇది గమనించిన ప్రజలు వాహనాల రాకపోకల నిలిపివేసి విద్యుత్ అధి కారులకు సమాచారం అందిం చారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్తు నిలిపివేసి తెగిన వైరను సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధించారు. సకాలంలో అధికారులు స్పందించి విద్యుత్తు నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలంటున్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### - వేసవిలో కూలీలు జాగ్రత్తలు పాటించాలి: పిడి జోసఫ్‌కుమార్ -



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని పిడి జోసెఫ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనులు చేసి ఇండ్లకు చేరుకోవాలి అన్నారు. పనులు చేసే సమయంలో మంచినీళ్లు మజ్జిగ మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచుకో వాలన్నారు. మండలంలోని పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాలలో బుధవారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కుంటలు ఫారం ఫండ్స్ పనులు చేయాలన్నారు. రోజువారి కూలీలకు 307 రూపాయలు వచ్చే విధంగా మెట్లు మ్యాపింగ్ ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు సంబంధించి పది రోజులలో మీ అకౌంట్లో నగదు జమదు చేస్తామన్నారు. గ్రామపంచాయతీలలో పండ్ల మొక్కల పెంపకం, అభివృద్ధి పనులు, ఫిష్ బ్రీడింగ్ పాంట్స్, కంపోస్టుఫిట్స్‌పై అంచనాలు తయారు చేయాలన్నారు. జాబు కార్డు కలిగిన ప్రతికూలికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ కార్డులో రెండు మూడు కుటుంబాలు కలిసి ఉన్నట్లయితే, వారిని విడదీసి కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపీడి లలిత కుమారి, ఎంపీడీవో పి.సునీత, ఏపీఓటి వెంకటరావు, ఈసీ శివ రామకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

# దప్పలంపాడు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడండి

### కందుకూరు సబ్ కలెక్టర్‌కు సుజన్ మాదిగ వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దప్పలంపాడు మాదిగ వాడపై జరిగిన సాంఘిక బహిష్కరణ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడా లని, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ తిరుమా వల్‌కు రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావుల ఆధ్వర్యంలో బుధవారం కందుకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కందుకూరు డివిజన్ పరిధిలో ఆయా గ్రామాలలో అగ్రకుల పెత్తందారుల వలన దళిత, గిరిజనులకు రక్షణ కరువైందని, సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. సాంఘిక బహిష్కరణ చేయటం ఆటవిక చర్యగా అభివర్ణించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని, సంబంధిత సంఘటనలపై అలసత్వం ప్రదర్శించకుండా సత్వరమే స్పందించి చర్యలు చేపడితే, గ్రామాలలో శాంతి భద్రతలసమస్య తలెత్తుకుండా ఉంటుందని ఆమెకు తెలియజేశారు. దప్పలంపాడు ఘటనపై తక్షణమే స్పందించి ఆ ఘటనకు కారకులపై బైండోవర్ కేసులు పెట్టి, ఇటువంటి సంఘటనలు పునరావతమైతే చట్టపరమైన కఠినచర్యలు తీసు కుంటామని హెచ్చరికలు జారీ చేసిన, సబ్ కలెక్టర్ పూజ తిరుమావల్‌కు అభినందనలు తెలియ జేశారు. ఇటువంటి సమస్యాత్మక గ్రామాలపై, పోలీసులు ప్రత్యేక దృష్టి వహించేలా ఆదేశాలు ఇవ్వాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దే త్యాగరాజు, చాట్లమహేష్, ఎం.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కరెంట్ కష్టాలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ గ్రామాలలో కరెంటు కష్టాలు తప్పడం లేదు. క్షేత్ర స్థాయిలో అది కనిపించడం లేదు. విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. లో ఓల్టేజీ సమస్యతో పంచాయతీ బోరు మోటర్ కాలిపోవడం. కేబుల్ వైరు కూడా కాలిపోవడంతో త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్రీ ఫేజ్ విద్యుత్‌తో కరెంటు లో వోల్టేజ్ రావటంతో సరస్సు కేబుల్ వైర్ మోటర్లు కాలిపోవడం జరుగుతుంది. ప్రజలకు నీటిని అందించడంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ సెక్రెటరీ ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన త్రీ పేస్ కరెంటు అప్ అండ్ డౌన్ రావడంతో సరస్సు మోటార్లు కాలిపోవడం జరుగుతుంది. బోర్లలో నీళ్లు ఉన్న విద్యుత్ త్రీఫేస్‌లో ఒక ఫేసు అప్ అండ్ డౌన్ రావడంతో కేబులు వైర్, మోటర్లు కాలిపోవడం జరుగుతుంది. దాంతో మోటార్లన్నీ రెండు రోజులకు ఒక మోటర్ కాలిపోవడం జరుగుతుంది. ఇలా నిరంతరం ఓల్టేజీ సమస్యతో మోటార్లు కాలిపోతున్నాయి. అదేవిధంగా నాలుగు రోజులగా మండలంలో సుమారు 12వరకు మోటర్లు. కేబుల్ వైర్లు. కాలిపోవడం జరిగింది. తిమ్మాపురంలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయింది. వెంటనే అక్కడ కొత్త ట్రాన్స్ ఫార్మర్ బిగించడం జరిగింది. ఈ విధంగా ఏబీయం పాలెంలో ఒకటి. బొంగులడిపో దగ్గర ఒకటి, కరెంటు ఆఫీస్ దగ్గర రెండు మోటర్లు. సాయిబాబా గుడి ఎదురుగా ఒకటి. కొత్త మసీదు దగ్గర ఒకటి. దర్గా .దగ్గర ఒకటి. తిమ్మాపురం. అయినముక్కల పాలెంలో ఒకటి. యడవెల్లి వద్ద నుండి దోర్నాలకు వచ్చు నీటి సరఫరాకు రెండు రోజులకోసారి అంతరాయం. అక్కడ ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్లులో వోల్టేజ్ సమస్యతో సరస్సు అక్కడ ఉన్న మోటార్లు. కేబుల్ వైర్లు కాలిపోవడం జరుగుతుంది. అక్కడ త్రీఫేస్ కరెంటు సక్రంగా ఉంటే దోర్నాల ప్రజలకు నీటి సమస్య ఉండదు.



అక్కడినుండి రెండు మోటార్ ద్వారా త్రాగునీరు సరఫరా అవుతుంది. తిమ్మాపురంలో పాత మోటర్ కాలిపోవడంతో కొత్త మోటర్ బిగించడం జరిగింది. ఈ విధంగా వేసవిలో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ అధికారులు. గ్రామపంచాయతీ మోటర్లకు త్రీఫేస్ మోటార్లకు అప్ అండ్ డౌన్ లేకుండా సక్రమంగా త్రి ఫేస్ అందిస్తే నీటి సమస్య ఉండదు. యడవెల్లి వద్ద ఉన్న జగనన్న కాలనీలో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌లో లెగ్గు పోయి రెండు వారాలు అవుతున్న విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రోలీస్‌పై దాడి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పోలీసు వాహనం డ్రైవర్ ఏఆర్ కానిస్టేబుల్ యాకోబు పై గుర్తుతెలియని వ్యక్తి తలపై దాడి చేసిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు ఆటోలో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు చికిత్స అందించి తలకు మూడు కుట్లు వేశారు వైద్యులు. బాపట్ల హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముందు పండ్లు అమ్మే వర్తకురాలు నాగూర్ బి కొడుకు భాషా మద్యం సేవించి స్నేహితుడితో కలిసి తల్లితో గొడవపడి కొట్టడంతో అక్కడే ఉన్న పోలీస్ వాహనం డ్రైవర్ యాకోబు నిలదీయగా నువ్వు ఎవరివి నన్ను ఆపడానికి అని అతనిపై దాడి చేశాడు కింద పడి ఉన్న యాకోబును గుర్తుతెలియని వ్యక్తి చేతి కడియం తీసుకొని తలపై దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి భాషను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 18న సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో గ్రామయూత్ అధ్వర్యంలో ఈనెల 18వతేది ఆదివారం నుండి సి.యస్.పురం, సీతారామపురం మండలాలస్థాయి లో సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ నందు గెలిచినవారికి ప్రథమ బహుమతి దాత పాలగుళ్ల మోహనరెడ్డి రూ.30,116లు, ద్వితీయ బహుమతి దాత ముత్యాల వెంకటే శ్వరరెడ్డి రూ.20,116లు, మూడవ బహుమతి దాత భూమిరెడ్డి వెంకటరెడ్డి రూ.10,116లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టెన్నిస్ బాల్‌తో నిర్వహించు సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ నందు పాల్గొను జట్లు ఈనెల 17వతేది సాయంత్రం లోపు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించి తమపేర్లు నమోదు చేసు కోవాలని అదేవిధంగా క్రీడాకారులు ఎవరి కిట్టు వారు తెచ్చుకోవాలని తెలిపారు. వివరాలకు 7075906442, 9505085146, 6305534431, 9502959570 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

## ఆందోళనలో ఉపాధ్యాయులు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను 19,20,21 జీవోలు ద్వారా 9 రకాలుగా విభజించి వేల సంఖ్యలో ఉపాధ్యాయులను మిగులు లెక్కగా చూపటం ద్వారా పాఠశాల విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం గందరగోళంలోకి నెట్టిందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ బాపట్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బడుగు శ్రీనివాస్, గుడివాడ అమరనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4706 ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు కేటాయించినారు కాని నిబంధనల ప్రకారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయవలసి ఉండగా మిగులుగా లెక్క చూపి సబ్జెక్టు ఉపాధ్యాయులను పిఎస్ హెచ్ఎం గా కన్వర్షన్ చేయటం సమంజసం కాదని పేర్కొన్నారు. యస్‌జిటీ లు ఏళ్ల తరబడి పదోన్నతి కోసం ఎదురు చూస్తుంటే మూలిగే నక్కపై తాటికాయ పడిన సామెత తీరుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ అవకాశాలు దెబ్బతీయటం, అన్యాయం చేయడమేనని దీని ద్వారా ఎస్ జి టి ఉపాధ్యాయులకు తీవ్ర మనోవేదన కలిగించిందన్నారు. ఎస్ జి టి ఉపాధ్యాయులు ద్వారా భర్తీ చేయవలసిన పిఎస్ హెచ్ఎం పోస్టులను స్కూల్ అసిస్టెంట్ల ద్వారా భర్తీ చేయ డం ఎంతవరకు సమంజసమో, న్యాయమో ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలు అద్భు తంగా రావడానికి కారణమైన సబ్జెక్ట్ ఉపాధ్యా యులను మిగులు పేరుతో హైస్కూల్స్ నుండి దూరం చేయటం వలన రాబోయే విద్యా సంవ త్సరాలలో హై స్కూల్ విద్యా ప్రమాణాలపై ప్రతి కూల ఫలితాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎన్నడూ లేనివిధంగా పాఠశాల ఉపాధ్యాయులు, క్లస్టర్ లెవెల్ ఉపాధ్యాయులు, హెచ్ ఓ డి ఉపాధ్యాయులు అని మూడు రకాలుగా ఉపాధ్యాయులను విభజించడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జి ఉదయ్ శంకర్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పివి నాగరాజు, జిల్లా అదన ప్రధాన కార్యదర్శి నూర్ భాషా సుభాని, నగర మండల శాఖ అధ్యక్షులు టి శివయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## అద్దంకిలో వేస్ట్ పిక్కర్ల నమోదు కార్యక్రమం ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: వేస్ట్ పిక్కర్స్ (ప్లాస్టిక్ వ్యర్థాలు) సేకరించే వారికి సాధికారత కల్పించేందుకు సమగ్ర నమోదు కార్యక్రమం బుధ వారం అద్దంకిలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సమీపంలోని మున్సిపల్ మాస్టర్ కేంద్రం నుండి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి పురపాలక సంఘ కమిషనర్ డి రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటే షన్ ఎకో సిస్టం (నమస్తే) పథకం అనేది పొడి వ్యర్థాలను ఏరుకునేవారు, అనధికార పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, వృత్తికి ఉపయోగపడే పి పి ఈ కిట్ లు ఈ పథకం ద్వారా నమోదు చేసు కున్న వారికి అందజేయడం జరుగుతుంద న్నారు. ఆధార్ లో లేని వేస్ట్ పిక్కర్లను




గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతు ందని, జీరో బ్యాంక్ అకౌంట్ లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడం ఈ పథకం యొక్క లక్ష్యం అని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే వేస్ట్ పిక్కర్ ల పిల్లలకు ఈ పథకం ద్వారా ఆ పాఠశాలలో ఫీజులను చెల్లించడం జరుగుతుం దని తెలిపారు. దళిత రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్లు వి. భగవాన్ దాస్ , దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ అద్దంకి పురపాలక సంఘం పరిధిలో ఉన్న వందలాదిగా చెత్త కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, జుట్టు సేకరించే వారు ఉన్నట్లుగా గుర్తించామని వివరాలు నమోదు చేసి వారిని సామాజిక భద్రత పథకాలలో భాగస్వామ్యం చేయడం కొరకు జరిగిన ఈ శిబిరానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్సీ రిసోర్స్ ఆర్గనైజేషన్ గా ఎంపిక జరిగిందని, ఆరు జిల్లాలలో ఈ కృషిలో నిమగ్నమైందని తెలిపారు. నేడు ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా వేస్ట్ పిక్కర్లు హెయిర్ పిక్కర్లు హాజరయ్యారని వారిలో అన్ని ఆధారాలు కలిగి ఉన్న 40 మందిని నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ బలరామిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది వివిధ సచివాలయ సానిటరీ కార్యదర్శిలు, డిబిఆర్ సి వాలంటీర్లు, దార్ల అవర్ణ, వెంకటేశ్వర్లు, శ్రీరామ్ పాల్గొన్నారు.

## రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి




వెలిగండ, మేజర్‌న్యూస్: మండలంలో రేషన్ కార్డులు లేని వారు రేషన్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల సచివాలయంలో నూతన రేషన్ కార్డులు రేషన్ కార్డులో మార్పులు చేర్పుల కోసం వచ్చిన అర్జీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల కోసం వచ్చే అర్జీలను సచివాలయ సిబ్బంది పారదర్శకంగా ఎటువంటి పొరపాటు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ వార్డు సచివాలయాల్లో నూతన రేషన్ కార్డులు, రేషన్ కార్డులో మార్పులు చేర్పుల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారని ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధిపనుల అక్రమ వసూల్లో ఎవరి వాటా ఎంత?

- కూలీల నుండి ప్రతివారం వసూలు
- కూటమి ప్రభుత్వ లక్ష్యానికి ఉపాధి సిబ్బంది తూట్లు
- ఉపాధి పనుల్లో అవినీతిని నిరోధించాలని పలువురు వినతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అవినీతి రహిత సమాజం ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుంటే మండలంలో ఉపాధి అధికారులు సిబ్బంది ఇవేమీ మాకు పట్టవంటూ అక్రమ వసూలు లక్ష్యంగా కూలీల నుండి ప్రతివారం 100 నుండి 200 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు డబ్బులిస్తేనే అధిక వేతనం వేయిస్తామని కూలీల నుండి బలవంతంగా వసూలు చేస్తున్నట్లు మండలంలో పలుగ్రామాలలో ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో 23గ్రామపంచాయతీలలో కొన్ని పంచాయితీలలో ఎటువంటి అక్రమాలు అవినీతి లేకుండా బాధ్యతగా పనులు చేయిస్తున్నట్లు మిగతా పంచాయితీలలో ఉపాధి సిబ్బంది గ్రామాల్లో దళారులను ఏర్పాటుచేసుకుని కూలీల నుండి అక్రమంగా వసూలు చేస్తున్నారని అవినీతిని కట్టడి చేయడంలో మండల ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అక్రమ వసూలులో ఎవరి వాటా ఎంత అని ప్రజలు అనుకుంటున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మండలంలో ఉపాధి సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడి సుమారు 4.66కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం చేసినట్లు సామాజికతనిఖీ బృందం వెల్లడించడంతో ఉన్నతాధికారులు విచారణ జరిపి పలువురు అధికారులను సస్పెండ్ చేసినా ప్రస్తుతం ఉపాధి సిబ్బంది అదేపంథాను కొనసాగిస్తూ అక్రమ వసూలుకు పాల్పడుతున్నట్లు జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టి ఉపాధిపనులలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకుని అవినీతి అక్రమా కు జరగకుండా చూడాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

## తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**- ఆర్డబ్ల్యుసి ఎస్సి బాల శంకర్ రావు**



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి బాల శంకర్ రావు, ఈఈ సురేష్ బాబు, డిఈ వైపాలెం శ్రీని వాసులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.నాసర్ రెడ్డి, పం చాయతీ సెక్రెటరీ నలగాటి శివ కోటేశ్వరరావు, ఆర్డబ్ల్యుసి ఇన్చార్జి ఏఈ భ్రమరాంబ దేవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శేషిరెడ్డి, మంత్ర నాయక్, శ్రీనివాసులు సమావేశంలో పాల్గొన్నారు. వారితో మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. త్రాగునీటి సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన కారణంలో వోల్టేజ్ సమస్య వల్ల మోటర్లు కేబుల్ వయర్లు కాలిపోతున్నాయని. అధికారులకు తెలిపారు. మోటార్స్ కాలిపోయిన చోట యుద్ధప్రా తిపదికపైన ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ముందుగానే త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. తిమ్మాపురంలో కాలిపోయిన మోటర్ బదులు కొత్త మోటర్ బిగించారు. గ్రామాలలో నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు.